## ఎఫెసీయులకు

# సవిస్తారమైన సంక్షిప్త వర్ణన

I. వందన వచనములు: విశ్వాసులుగా నున్న పరిశుద్ధులకు (1:1, 2)
   A. సేవకుడు: "అపొస్తలుడైన పౌలు" (1:1)
   B. "పరిశుద్ధులు": ఎఫెసీయులు (1:1)
   C. పరిధి: "క్రీస్తు నందు" (1:1)
   D. వందనములు: "కృప," మరియు "సమాధానము" (1:2)

II. మహిమగల సంఘము యొక్క ఉద్దేశము (1:3–3:21)
   A. ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములు మరియు సంఘము యొక్క ఉద్దేశము (1:3–14)
      1. క్రీస్తు నందు ఏర్పర్చబడినవారు (1:3, 4)
         a. దేవునికి స్తుతి! (1:3)
         b. మనకు దేవుని ఆశీర్వాదాలు (1:3)
         c. దైవ ఉద్దేశమునకై మనలను ఏర్పరచుకొనుట (1:4)
         d. పరిశుద్ధులనుగా నిర్దోషులనుగా దేవుడు మనలను చూచుట (1:4)
      2. ముందే నిర్ణయించబడుట (1:4–6)
         a. ప్రేమలో (1:4)
         b. దత్త పుత్రత్వమునకై (1:5)
         c. కృపామహదైశ్వర్యమును స్తుతించుట (1:5, 6)
      3. విమోచింపబడినవారు (1:7)
      4. క్షమించబడినవారు (1:7, 8)
      5. వెలిగింపబడినవారు (1:8–10)
         a. దేవుని జ్ఞానవివేచన (1:8, 9)
         b. దేవుని చిత్తమును గూర్చిన మర్మము (1:9)
         c. క్రీస్తునందు దేవుని సంకల్పము (1:9, 10)
      6. స్వాస్థ్యమును యిచ్చుట (1:10–12)
         a. కేటాయించిన భాగము (1:10, 11)
         b. నిర్ణయించిన సంకల్పము (1:11)
         c. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై క్రీస్తునందు నిరీక్షణ (1:12)
      7. క్రీస్తునందు ముద్రింపబడుట (1:13, 14)
         a. పరిశుద్ధాత్ముడు, క్రైస్తవుని ముద్ర (1:13)
         b. పరిశుద్ధాత్ముడు, మన స్వాస్థ్యమునకు సంచకరువు (1:14)
         c. దేవుని మహిమకు కీర్తికలుగుటకు, ఆయన సొత్తయిన ప్రజలుగా

ఉండుటకు విమోచింపబడుట (1:14)

B. చదువరులు సంఘము యొక్క ఉద్దేశమును లోతుగా గ్రహించుట కొరకైన పౌలు ప్రార్థన (1:15–23)
   1. పరిచయం (1:15–18)
      a. వారి విషయమై ఆయన కృతజ్ఞతలు (1:15, 16)
      b. వారి గూర్చి ఆయన జ్ఞాపకము (1:16, 17)
      c. వారికొరకు ఆయన విన్నపము (1:18)
   2. దేవుని పిలుపు, ఆయన స్వాస్థ్యము, ఆయన శక్తి యొక్క మహాత్మ్యం (1:18, 19)
      a. దేవుని పిలుపు యొక్క నిరీక్షణను తెలుసుకొనుట (1:18)
      b. దేవుని మహిమైశ్వర్యము తెలుసుకొనుట (1:18)
      c. దేవుని శక్తి యొక్క మహాత్మ్యమును తెలుసుకొనుట (1:19)
   3. దేవుని శక్తి ప్రదర్శింపబడినది (1:20–23)
      a. క్రీస్తు పునరుత్థానుడాయెను (1:20)
      b. క్రీస్తు హెచ్చింపబడ్డాడు (1:20)
      c. క్రీస్తుకు అధికారము యివ్వబడింది (1:21)
         (1) అధికారము కంటెను, శక్తికంటెను, ప్రభుత్వముకంటెను, సమస్త ఆధిపత్యముకంటెను హెచ్చుగా (1:21)
         (2) ప్రతి నామమునకు పైగా (1:21)
         (3) అన్ని కాలములలో అన్నింటికి పైగా నున్న (1:21)
      d. క్రీస్తు సంఘముపై శిరస్సుగా నియమింపబడ్డాడు (1:22, 23)
         (1) సంఘము (శరీరము), క్రీస్తుకు (శిరస్సుకు) లోబడవలెను (1:22)
         (2) సంఘము క్రీస్తు యొక్క పరిపూర్ణత (1:23)

C. సంఘము యొక్క ఉద్దేశమునకు వెలుపల ఉన్న వారి వర్ణన (2:1–3)
   1. పాపములో చచ్చినవారు (2:1)
   2. లోకముతో నడుచుట (2:2)
   3. శరీరములో జీవించువారు (2:3)
   4. ఉగ్రత పిల్లలుగా ముద్ర వేయబడుట (2:3)

D. రక్షణను గూర్చిన దేవుని నిత్య సంకల్పము (2:4–10)
   1. ప్రేమ యొక్క ఉద్దేశము (2:4)
   2. జీవన సంకల్పము (2:5)
   3. అందింపబడిన సంకల్పము (2:6–10)

E. క్రీస్తు రక్తము ద్వార సమాధాన పరచబడుట (2:11–13)
   1. ఇదివరకు క్రీస్తుకు దూరస్తులు (2:11, 12)
   2. క్రీస్తు ద్వార సమీపస్తులు (2:13)

F. ఆయన శరీరము నందు సమాధానపరచబడుట (2:14–22)

1. ఒక్క శరీరములో ఉండు వారి మధ్య సమాధానము (2:14, 15)
2. ఒక్క శరీరములో దేవునితో సమాధానము (2:16–22)
    a. క్రొత్త శరీరములో ద్వేషమును హరించుట (2:16, 17)
    b. క్రీస్తు ద్వార ప్రవేశం (2:18)
    c. పౌరులు పరదేశులు కాదు (2:19–22)

G. అన్యులకు పౌలు యొక్క వ్యక్తిగత పరిచర్య (3:1–7)
1. అన్యుల నిమిత్తము క్రీస్తు కొరకు ఖైదీ (3:1)
2. అన్యులకు దేవుని కృప యొక్క గృహ నిర్వాహకుడు (3:2)
3. బయలుపరచబడిన మర్మమును పొందినవాడు (3:3–6)
4. సువార్త సేవకుడు (3:7)

H. దేవుని జ్ఞానము బయలుపరచబడినది (3:8–13)
1. అన్యులకు సువార్త ప్రకటించుటలో కృప (3:8)
2. దేవుని మర్మమును వెలుగులోనికి తెచ్చుటలో కృప (3:9)
3. దేవుని జ్ఞానము తెలియుజేయు ఉద్దేశము (3:10)
4. దేవుని నిత్య సంకల్పము నెరవేర్చబడుట (3:11, 12)
5. అధైర్యపడవద్దని ప్రోత్సాహము (3:13)

I. శక్తి, గ్రహింపు, సంపూర్ణతల కొరకు ఒక ప్రార్థన (3:14–21)
1. ముందు మాట (3:14, 15)
2. ఆత్మ మరియు క్రీస్తు యొక్క శక్తికై విజ్ఞాపనము (3:16, 17)
3. క్రీస్తు ప్రేమను గ్రహించుటకు విజ్ఞాపనము (3:17–19)
4. దేవుని సంపూర్ణతకు విజ్ఞాపనము (3:19)
5. స్తుతి (3:20, 21)

III. మహిమగల సంఘము యొక్క ఆచరణ (4:1–6:20)

A. "ఐక్యతను కాపాడుకొనుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా నడుచుకొనుడి" (4:1–3)
1. పిలువబడిన పిలుపునకు తగినట్లు నడుచుకొనుట (4:1)
2. సరియైన స్వయ దృక్పథము (4:2)
3. ఇతరుల యెడల మంచి దృక్పథము (4:2)
4. ఐక్యతను కాపాడుట (4:3)

B. ఏడు విధములైన ఐక్యతను కలిగియుండుట (4:4–6)
1. ఒక్క శరీరము (4:4)
2. ఒక్క ఆత్మ (4:4)
3. ఒక్క నిరీక్షణ (4:4)
4. ఒక్క ప్రభువు (4:5)
5. ఒక్క విశ్వాసము (4:5)
6. ఒక్క బాప్తిస్మము (4:5)
7. ఒక్క దేవుడు (4:6)

C. సంఘమునకు క్రీస్తు యొక్క వరములను గ్రహించుట (4:7-16)
   1. విజేయుడైన క్రీస్తు వరములను ఇచ్చును (4:7-10)
   2. క్రీస్తు యిచ్చిన వరములు (4:11)
      a. అపొస్తలులు (4:11)
      b. ప్రవక్తలు (4:11)
      c. సువార్తికులు (4:11)
      d. కాపరులు (4:11)
      e. ఉపదేశకులు (4:11)
   3. క్రీస్తు యిచ్చిన వరముల ఉద్దేశము (4:12)
   4. క్రీస్తు యిచ్చిన వరముల గమ్యములు (4:13-16)
      a. బాల్యదశలో ఉన్న సంఘము ఎదుగుటకు (4:13)
      b. శరీరములోని ప్రతి అవయవము ఎదుగుటకు (4:14-16)

D. మనోనేత్రములు తెరువబడుటవలన నూతనపరచబడుట (4:17-32)
   1. "చీకటి నుండి వెలుగునకు తిరుగుట" (4:17-19)
   2. "పాత జీవితము నుండి క్రొత్త జీవితమునకు తిరుగుట" (4:20-24)
      a. "పాత జీవితమును విసర్జించుట" (4:20-22)
      b. "నూతనపరచబడుట" (4:23)
      c. "'నూతనత్వమును ధరించుకొనుట" (4:24)
   3. "అసత్యము నుండి సత్యమునకు తిరుగుట" (4:25)
   4. "కోపము నుండి నిమ్మళించుకొనుటకు తిరుగుట" (4:26-27)
   5. "దొంగిలించుట నుండి పని చేయుటకు తిరుగుట" (4:28)
   6. "దుర్భాషలాడుట నుండి క్షేమాభివృద్ధికి తిరుగుట" (4:29)
   7. "దేవుని ఆత్మను దుఃఖపరుచుటనుండి ఆయనను సంతోషపెట్టుట" (4:30)
   8. "ద్వేషమునుండి కరుణించుటకు తిరుగుట" (4:31, 32)

E. "క్రీస్తు మాదిరి అనుసరించి ప్రేమతో నడుచుకొనుడి" (5:1-6)
   1. దేవుని మరియు క్రీస్తు ప్రేమను అనుకరించుట (5:1, 2)
   2. విధేయత కలిగిన జీవితమును అలవరచుకొనుట (5:3-6)

F. "వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి" (5:7-14)
   1. వెలుగు ఫలమును ఫలించుట (5:7-10)
   2. అంధకార క్రియలను విసర్జించి వాటిని ఎత్తి చూపుట (5:11-13)
   3. మెలకువగా ఉండుట (5:14)

G. "జ్ఞానముతో నడుచుకొనుడి" (5:15-6:20)
   1. దేవునిపై, ఇతరులపై దృష్టి ఉంచి జాగ్రత్తగా జీవించుట (5:15-21)
      a. "సమయమును సద్వినియోగించుట" (5:15, 16)
      b. "దేవుని చిత్తమును గ్రహించుట" (5:17)
      c. "ఆత్మ పూర్ణులై ఉండుట" (5:18-21)

(1) “పాటలతో దేవుని ఆరాధించుట” (5:19)

(2) “కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట” (5:20)

(3) “ఒకరికొరకు లోబడియుండుట” (5:21)

2. భార్యభర్తల బాంధవ్యమును సన్మానించుట (5:22–33)
   a. భార్యలు: “లోబడియుండుడి” (5:22–24)
   b. భర్తలు: “ప్రేమించుడి” (5:25–33)
3. తల్లి తండ్రుల మరియు పిల్లల బాంధవ్యమును సన్మానించుట (6:1–4)
   a. పిల్లలు: “సన్మానించి, విధేయత చూపాలి” (6:1–3)
   b. తండ్రులు: “శిక్షలో బోధించుట” (6:4)
4. యజమాని మరియు దాసుని బాంధవ్యమును సన్మానించుట (6:5–9)
   a. దాసులు: “విధేయత చూపుట” (6:5–8)
   b. యజమానులు: “మంచి తనమును అలవరుచుకోనుట” (6:9)
5. ప్రభువునందు బలవంతులై ఉండుట (6:10–20)
   a. హెచ్చరిక: “బలవంతులై ఉండుడి” (6:10)
   b. బోధ: “దేవుని సర్వాంగకవచమును ధరించుకొనుడి” (6:11–17)
   c. విజ్ఞాపన: “ప్రార్థించుచు మెలకువగా ఉండవలెను” (6:18–20)

IV. దీవెన వచనములు: సమాధానము మరియు ఆదరణ అను ఆశీర్వాదము (6:21–24)

A. పౌలు స్థితికి సంబంధించిన సమాచారము (6:21, 22)

B. కృపాసమాధానముల వందనములు (6:23, 24)